

పార్శిల్ సదుపాయం కలదు
Hotel New
BLUE EARTH
The Pearl
Multi Cuisine Restaurant & Function Halls
ప్రతీ సాయంత్రం రుచికరమైన వెరైటీ వంటకాలతో వేడివేడిగా
టిఫిన్స్
అందుబాటులో
ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా, డే & నైట్ జంక్షన్, శ్రీకాకుళం



సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
నేటి సందేశానికి రేపటి పొద్దు జాడ
20 YEARS ANNIVERSARY
https://www.satyamdaily.net/
శుక్రవారం 25-7-2025
సంపుటి: 21 సంచిక: 105
పేజీలు: 8 వెల: రూ.1






శ్రీకాకుళం జిల్లా వాణిజ్య రంగ చరిత్రలో
అతిపెద్ద జ్యూయలరీ మార్ట్

## నేడే గొప్ప ప్రారంభం

తేది: 26-07-2025, శనివారం

ఓ నమ్మకం ఓ నాణ్యత.. ఓ ఆత్మీయత..
నెరవేరుతున్న మగువల కల



ప్రముఖ సినీ తార
**ఈషా రెబ్బా** గారితో
ప్రారంభించబడును.

ఎస్ఎస్. జ్యూయలర్స్ వారి

**SS Jewellery Mart** TM

ఇది మన బంగారు ప్రపంచం

**DOUBLE DHAMAKA**
ONE MONTH
**100%**
BONUS
మీరు ఎన్నుకొనే మొదటి నెలసరి వాయిదాని సమానమైన రూపాయిలు మొత్తం
(ఒక నెల బోనస్‌గా ఇవ్వబడుతుంది)
లక్ష్మీ కటాక్షం
PURCHASE PLAN
NO తరుగు (VA) లేదు NO మజూరి (VA) లేదు

**GOLD** ప్రారంభోత్సవ ఆఫర్స్
FLAT **5.5%***
అన్ని రకాల 22KT (916) హాల్‌మార్క్ బంగారం ఆభరణాలపై (Above 8.5 GRAMS)

**SILVER** 1KG
వెండి వస్తువులు రెగ్యులర్ వెండి వస్తువులపై
15,000/-* వరకు తగ్గింపు

**DIAMOND** (VVSEF)
డైమండ్ క్యారెట్
46,999/-* నుండి ప్రారంభం
T&C Apply

Note : Extra 2.99% on Card Payments

అంతులేని ఆదరాభిమానాలు..
కొలతలకందని ఆప్యాయతలు..
మీ దీవెనల కొలువులో
మరో చారిత్రక ప్రారంభం..

| ప్రారంభకులు | ముఖ్య అతిథి | గౌరవ అతిథి |
| --- | --- | --- |
|  |  |  |
| గ్లోబల్ యంగ్ లీడర్ గౌ॥శ్రీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు గారు కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు | గౌ॥శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు రాష్ట్ర వ్యవసాయ, పాడి, పరిశ్రమ శాఖామాత్యులు | గౌ॥శ్రీ గొండు శంకర్ గారు శాసనసభ్యులు, శ్రీకాకుళం |

మా దన్ను, మా ధైర్యం, దశాబ్దాల మన అనుబంధం..
దీవించి.. ప్రోత్సహిస్తారని.. మీ..

విశిష్ట అతిథి :
గౌ॥ శ్రీ కూన రవికుమార్ గారు, పి.యు.సి. చైర్మన్, శాసనసభ్యులు, ఆముదాలవలస.
అమూల్య అతిథి :
గౌ॥ శ్రీ మామిడి గోవిందరావు గారు, శాసనసభ్యులు, పాతపట్నం
సమోన్నత అతిథి :
గౌ॥ శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు, మాజీ మంత్రివర్యులు
ఆత్మీయ అతిథి :
గౌ॥ శ్రీమతి గుండ లక్ష్మీదేవి గారు, మాజీ శాసనసభ్యురాలు, శ్రీకాకుళం.
ఆరాధ్య అతిథి :
గౌ॥ శ్రీ శ్రీపెరుంబూదూరు సూరిబాబు గారు, సుందర సత్సంగ వ్యవస్థాపకులు
సౌభాగ్య అతిథి :
గౌ॥ శ్రీమతి పైడిశెట్టి జయంతి గారు, మున్సిపల్ మాజీ చైర్మన్
అభిమాన అతిథి :
గౌ॥ శ్రీ బోయిన గోవిందరాజులు గారు, అధ్యక్షులు, రాష్ట్ర కళింగ కోమటి సంఘం
సువర్ణ అతిథి :
గౌ॥ శ్రీ లంక గాంధీ గారు అధ్యక్షులు, బంగారం & వెండి వర్తక సంఘం
సౌశీల్య అతిథి:
గౌ॥ శ్రీమతి మెంటాడ పద్మావతి గారు, మున్సిపల్ మాజీ చైర్మన్
ఆతిథ్య అతిథి :
గౌ॥ శ్రీ అంధవరపు సూరిబాబు గారు, మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్
వాత్సల్య అతిథులు :
గౌ॥ శ్రీ అంధవరపు ప్రసాద్- సంతోష్ బ్రదర్స్, వరం గ్రూప్ సంస్థల అధినేతలు
ప్రియమైన అతిథి :
గౌ॥ శ్రీ గురుగుబెల్లి లోకనాథం గారు, స్వామి వివేకానంద జాతీయ అవార్డు గ్రహీత
వాణిజ్య అతిథి :
గౌ॥ శ్రీ బరాటం లక్ష్మణరావు గారు, ప్రముఖ వాణిజ్యవేత్త
బాంధవ్య అతిథి :
గౌ॥ వైశ్యరాజు ఫాల్గుణ రాజు గారు, ఛైర్మన్, వైశ్యరాజు జ్యూయలర్స్
అనురాగ అతిథి :
గౌ॥ శ్రీ బోయిన క్రిష్ణారావు గారు, ప్రముఖ వ్యాపారవేత్త

### కిల్లంశెట్టి వెంకట సత్యనారాయణ - శ్రీనివాస్ - సురేష్
సింహాద్రి సీతారాం, పొట్నూరు మోహన్, పొట్నూరు వెంకట నవీన్ S/o (పుండరీకాక్షరావు)

జి.టి. రోడ్డు, రైమాండ్స్ షోరూం ప్రక్కన, శ్రీకాకుళం
98978 92789 www.ss.jewellerymart.com
follow on

• ఎడిటోరియల్

# కేసీఆర్‌తో అలా.. బాబుతో ఇలా.. ఎందుకు రేవంత్?

చంద్రబాబు టూ ఇన్ వన్ మనిషి. రాజకీయాల్లో పాదరసంలాంటివారు. విలువల గురించి మాట్లాడుతూనే తనకు అవసరమైనప్పుడు వాటిని నిర్మొహమాటంగా పక్కన పెట్టేసి.. తనకు నచ్చేదే, ప్రయోజనం చేకూర్చేదే చేస్తారు. అందులోంచి వచ్చిందే తెలంగాణ సమాజం, తెలుగువారి సమైక్యత అనే రెండు కళ్ల సిద్ధాంతం. ఇప్పటికీ దాన్నే ఆయన పాటిస్తున్నట్లుంది. తెలంగాణలో ప్రస్తుతం అధికారం చెలాయిస్తున్న పార్టీ తన ప్రత్యర్థే అయినా ఆ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది తన అనుంగు శిష్యుడు రేవంత్‌రెడ్డి కావడంతో చంద్రబాబు పరోక్షంగా సహకరిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. బనకచర్ల వంటి రెండు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని ఇరకాటంలో పెట్టేలా వ్యవహరిస్తున్నట్లు చంద్రబాబుపైకి కనిపిస్తారు. ఆ కలరింగ్ ఇచ్చేలా మాట్లాడుతుంటారు. తన రెండు కళ్ల సిద్ధాంతం తెలంగాణ ప్రజల మనసుల్లో ఇంకా పచ్చిగానే ఉందని, అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ ఇప్పుడు మళ్లీ దాన్ని తెరపైకి తెస్తోందని తెలిసి కూడా తన పూర్వ సహచరుడు రేవంత్‌ను రాజకీయంగా ఇబ్బంది కలిగించేవిధంగా మాట్లాడకూడదనే పట్టింపు చంద్రబాబుకు ఏమాత్రం లేదు. అలాగని.. అలాగని శత్రువుగానూ పరిగణిస్తున్నారనుకుంటే పొరపాటే. కొన్ని పరిణామాలను గమనిస్తే ఈ వాదనలో నిజముందని నమ్మకతప్పదు. దీన్ని గుర్తించినా రేవంత్, చంద్రబాబుల విషయంలో జనం ఇప్పటికిప్పుడు ఒక నిర్ణయానికి రాకపోవచ్చు గానీ.. రేవంత్‌కు వ్యతిరేకంగా నిర్మితమయ్యే జనాభిప్రాయంలో అది ఒక ముఖ్యమైన అంశం కావచ్చు. ఆ బీజం ఇప్పటికే పడింది. ఇలాంటివాటిని జనం నమ్ముతున్నారా లేదా అన్నది ఆలోచించాల్సిన అవసరముంది. అటువంటి ఆలోచనల కారణంగానే కాంగ్రెస్ సీఎం రేవంత్‌కు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాల గురించి ఇప్పటికే కొన్ని 'ఇంప్రెషన్స్' ఏర్పడ్డాయి. కేంద్ర ప్రభుత్వ పెద్దలను రేవంత్ తరచూ కలవడం, వారు కూడా అడిగిన వెంటనే అపాయింట్‌మెంట్ ఇవ్వడం చర్చకు తావిస్తున్నాయి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర పెద్దలతో రేవంత్ కలుస్తున్నారని సమర్థించుకున్నా.. ఆయన విషయంలో తెలంగాణ బీజేపీ కూడా మృదువుగా వ్యవహరిస్తుండటం పలు రకాల ఊహాగానాలకు ఆస్కారమిస్తోంది. ఇతర రాష్ట్రాల్లోని ప్రతిపక్ష ప్రభుత్వాలను ముప్పుతిప్పలు పెడుతున్న కేంద్రం.. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం ఎందుకు టచ్ చేయడంలేదన్నది ఆలోచించాల్సిన ప్రశ్నే. ఎన్డీయే కూటమిలో చంద్రబాబు టీడీపీ భాగస్వామిగా ఉండటం వల్లే ఈ సఖ్యత ఏర్పడిందేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. అప్పుడప్పుడు రేవంత్ బీజేపీని కాస్త ఘాటుగా విమర్శిస్తారు గానీ.. తెలంగాణ బీజేపీ పెద్దలు ఓడిపోయిన బీఆర్ఎస్‌నే ఇంకా టార్గెట్ చేస్తున్నారు. 'గోదావరి వరదజలాల విషయంలో ఏపీ ముఖ్యమంత్రి ఏదో ప్రణాళికతో వచ్చారు.. ఆయన కంటే ఆరునెలల ముందు నువ్వు ముఖ్యమంత్రివి అయ్యావు.. గోదావరి గురించి ఏం ఆలోచించావు' అని కిషన్‌రెడ్డి వేసిన ప్రశ్నే ఇప్పటివరకు తెలంగాణ సీఎం మీద బీజేపీ చేసిన పెద్ద విమర్శ కావడం గమనార్హం. ఇంకో విషయమేంటంటే.. పదేళ్ల కిందటి నుంచి తెలంగాణ రాజకీయ సంవాదంలో సంస్కారం తగ్గుతూ వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అది మరింత క్షీణించింది. గతంలో నాజూకుగా, నాగరికంగా మాట్లాడినవారు కూడా ముతక భాష నేర్చుకుంటున్నారు. ప్రతి విషయంలోనూ ముఖ్యమంత్రి ప్రమాణం చేసి నిజానిజాలు చెప్పవలసి రావడమే తెలంగాణ రాజకీయాల్లో కొత్త విషాదం. సరిగ్గా ఇదే కోణంలో తెలంగాణ సమాజం ఆలోచిస్తోంది. చంద్రబాబుతో ఎంతో మర్యాదగా మాట్లాడే రేవంత్‌రెడ్డి.. కేసీఆర్ విషయంలో అంత దురుసుగా ఎందుకు వ్యవహరించాలన్న ప్రశ్న తలెత్తుతోంది. పాలమూరు బిడ్డ అయిన తాను మంచి పనులు చేసి పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలి.. అది చూసి కేసీఆర్ కుమిలిపోవాలంటారు రేవంత్. ప్రత్యర్థులు ఈర్ష్య పడేలా మంచి పనులు చేయడం సంతోషకరమే.. కానీ మాటలో అంత హింసాత్మకత ఎందుకు? ఎన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల విషయంలోనైనా కొన్ని రకాల భావవ్యక్తీకరణలను సభ్య సమాజం హర్షించదు. దుర్భాష మాత్రమే కాదు.. దుర్భావం కూడా వాంఛనీయం కాదు. చంద్రబాబులాగే కేసీఆర్ ఒక పార్టీ నాయకుడు, తెలంగాణ సాధించిన ఉద్యమ నాయకుడు. కొత్త రాష్ట్రానికి తొలి సీఎం. ఆయన్ను ఆ విధంగా గౌరవించండి.. సద్విమర్శలు చేయండి.

## కొత్తూరు కార్డన్‌సెర్చ్




(సత్యంన్యూస్, కొత్తూరు)

మండలంలోని కర్లెమ్మ ఆర్&ఆర్ కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున పోలీస్ బలగాలతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మద్యం, మత్తు పదర్థాలు వంటి వాటిపై తనిఖీలు నిర్వహించారు. సీఐ చింతాడ ప్రసాద్,ఎస్సై ఎండి.అహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు వివరాలను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎటువంటి పత్రాలు లేని 5వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై అహమ్మద్ అలీ అన్నారు. అపరిచిత వ్యక్తులు తారసపడితే పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని ఆర్&ఆర్ కాలనీ గ్రామస్థులకు సీఐ,ఎస్సైలు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై, రైటర్ కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావుతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ అధికారిపై విచారణ

(సత్యంన్యూస్, కొత్తూరు)

మండలం వసపలో గల కేజీబీవీ హాస్టల్‌లో గురువారం జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టారు. ఎస్ఓ రాధికపై వస్తున్న ఆరోపణలపై హాస్టల్‌లో గల విద్యార్థులు, ఉపాధ్యాయుల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ఓపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. దీంతోపాటు కొద్దిరోజుల క్రితం మండల సర్వ సభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ కూడ ఇదే విషయన్ని ప్రస్థావించారు. విచారణ సందర్భంగా ఎస్ఓ రాధికకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.



షోకాజ్ నోటీస్

రేఖా సంఖ్య : 3 /MRC /కొత్తూరు — తేదీ : 21.07.2025

నుండి,
మండల విద్యాశాఖాధికారులు,
కొత్తూరు మండలం.

వరకు,
శ్రీమతి పి. రాధిక,
ప్రత్యేక అధికారిణి , KGBV కొత్తూరు.

అమ్మా !

విషయం : పాఠశాల విద్య - కె జి బి వి (కస్తూరిబా విద్యాలయ కొత్తూరు) - మండల సర్వ సభ్య సమావేశం ( తేదీ : 19.07.2025 ) - ప్రత్యేక అధికారిణి , KGBV కొత్తూరు - ఆరోపణలు - సంజాయిషీ నిమిత్తం .

సూచిక : తేదీ : 20.07.2025 ఆంధ్రప్రభ , వార్త మరియు సూర్య దినపత్రికల ప్రచురణలు.

పై సూచిక ప్రాప్తికి , గౌరవ ప్రత్యేక అధికారిణి , కస్తూరిబా విద్యాలయ , కొత్తూరు వారికి తెలియజేయునది ఏమనగా ! తేదీ : 19.07.2025 న కొత్తూరు MPDO సమావేశ మందిరం లో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో , ప్రజాప్రతినిధులు మరియు పాత్రికేయులు, ప్రత్యేక అధికారిణి వైఖరిపై మండల విద్యాశాఖాధికారులును ప్రశ్నించడం జరిగింది.

మండల సర్వ సభ్య సమావేశంలో ప్రత్యేక అధికారిణి , KGBV కొత్తూరు వారిపై లేవనెత్తిన ఆరోపణలు :

1. రేషన్ ప్రక్కదోవ పడుతుంది.
2. భోజనం నాణ్యతగా వండడంలేదు .
3. సహోపాధ్యాయులను చిన్నచూపు చూస్తున్నారు.

పైన తెలిపిన ఆరోపణలకు లిఖిత పూర్వకంగా , సంజాయిషీ ఇవ్వవలసిందిగా ప్రత్యేక అధికారిణి KGBV కొత్తూరు వారిని కోరడమైనది.

జతపరిచినవి
తేదీ 20.07.2025 వార్తా పత్రికల ప్రచురణలు .

ఇట్లు,

Copy To,
గౌరవ జిల్లా విద్యాశాఖాధికారి గారికి, శ్రీకాకుళం జిల్లా.
గౌరవ APC సమగ్ర శిక్ష గారికి , శ్రీకాకుళం జిల్లా.
గౌరవ MPP కొత్తూరు మండలం.

Ch. [illegible] 21.07.25
మండల విద్యాశాఖాధికారి - 1
Mandal Educational Officer
Mandal Parishad-KOTTURU

Received by
P. Radhika 23/07/2025
Principal
KGBV Kotturu
Srikakulam (Dist.)

N. S. [illegible]
మండల విద్యాశాఖాధికారి - 2
Mandal Educational Officer
Mandal Parishad-KOTTURU

## రసాయన ఎరువులు వాడకం వల్ల
# అనర్థాలు అనేకం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రస్తుతకాలంలో రసాయనక వాడకం వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతున్నాయని, అలాగే పోషక లోపాలతో ప్రజలు ఎన్నో అనారోగ్యం పాలవుతున్నారని పసిడిపంట ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి ఎన్.ఉమామహేశ్వరరావు అన్నారు. గారలో కషాయాల తయారీ కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఇప్పిలితోపాటు పొలాకి మండలంలో జీవన ఎరువులు కేంద్రాలను పెట్టి పెద్దఎత్తున ప్రకృతి సిద్దమైన కషాయాలు తయారుచేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. తక్కువ ఖర్చుతో సేంద్రియ ఎరువులు కషాయాలు తయారు చేసి ఉపయోగించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం అనేది ప్రకృతిసిద్ధంగా లభించే వనరులను ఉపయోగించి ఎలాంటి రసాయనాలు లేకుండా వ్యవసాయం చేసే విధానమన్నారు. ఈ విధానం రైతులకు ఆర్థిక ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా, భూమి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడటానికి కూడా సహాయపడుతుందన్నారు. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా సాగు చేయాలన్నారు. జీవామృతం, దశపర్ని కషాయం, బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, అగ్నస్త్రం ఇటువంటి కషాయాలు, ఆర్గానిక్ మందులు ఉపయోగించాలని, మట్టిని పుష్టిగా ఉంచాలంటే నవ ధాన్యాలు వేయాలన్నారు. అంతర పంటలు, భూసారం పెరిగే విధంగా వివిధ పంటలను కలిపి పెంచడం ఉత్తమమన్నారు. వర్షపు నీటిని వృధా కాకుండా భూగర్భజలాలను మెరుగుపరచడం, మట్టి ఆరోగ్యాన్ని కాపాడటం, గోమూత్రం, గోబరంతో తయారుచేసిన ఎరువులను ఉపయోగించడం వల్ల భూమికి ఎంతో మేలు జరుగుతుందని ఏపిసిఎన్ఎఫ్ (ఆర్వైఎస్ఎస్) సిబ్బంది రమణ చెప్పారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు పసిడిపంట కంపెనీ రైతులకు వర్క్‌షాప్‌లు నిర్వహించడం, ఫీల్డ్ డెమోన్స్ట్రేషన్, రైతులకు ప్రత్యక్షంగా వ్యవసాయ పద్ధతులు చూపించడం సంబంధిత పుస్తకాలు, వీడియోలు, మొబైల్ యాప్‌లు, ఆన్‌లైన్ ద్వారా కూడా రైతులకు సమాచారం అందించవచ్చన్నారు. కార్యక్రమంలో వి.భాగ్యమౌనిక, సిహెచ్.లక్ష్మణరావు, తేజ, కళ్యాణి, మహిళా రైతు ప్రమీల తోపాటు కొంతమంది రైతులు పాల్గొన్నారు.



## సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

దేశంకోసం ప్రాణాలు అర్పించే సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని, దేశఐక్యత, సమగ్రత, సమైక్యత కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తున్నా ఇందులో సైనికుల త్యాగాలు మరువరానివని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండుశంకర్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్ ముందస్తు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ భారత సైనికుల త్యాగాలు గుర్తుగా ప్రతీ ఏటా జూలై 26న కార్గిల్ విజయ్ దివాష్ ఎంతో ఘనంగా దేశవ్యాప్తంగా జరుపుతారన్నారు. దీనిలో భాగంగా వీరుల సంస్మరణ, దేశానికి అందించే సేవలు కొనియాడుతారన్నారు. ఇందులో భాగంగా ఇరవై ఐదవసారి రక్తదానం చేసిన, విజయనగరం జిల్లాకు చెందిన నేతాజీ ఎక్స్ సర్వీస్‌మేన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.మన్మధరావును అభినందించి జ్ఞాపికను అందించారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న మాజీ సైనికులకు ఒక భవన్ నిర్మాణానికి, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తోపాటు తాను కూడా ఎంతో కృషి చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. త్వరలో మాజీ సైనికుల సంక్షేమ భవన్ పనులు పూర్తి అవుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారిణి ఎ.శైలజ, శ్రీకాకుళం జిల్లా మాజీ సైనికుల సంక్షేమసంఘం ప్రతినిధులు చైర్మన్ పి.ఈశ్వరరావు, అధ్యక్షులు కటకం పూర్ణచంద్రరావు, బి.సూర్యనారాయణ, పి.మురళీధర్‌రావు, సిహెచ్.రామారావు, విశ్రాంత కల్నల్ మెండ నారాయణరావు, పి.చంద్రశేఖర్, జే.జే.రావు తదితరులు పాల్గొన్నారు.




లవ్ స్టోరీలను సహజంగా తెరకెక్కించి ప్రేమికులకు కిక్ ఇచ్చే మోహిత్ సూరి దర్శకత్వంలో జూలై 18న సైయారా విడుదలైంది! సూపర్ డూపర్ హిట్‌గా సంచలనం సృష్టిస్తోంది!

చూడాల్సిన సినిమా.. సైయారా.. ఈ తరానికి ప్రేమలు తెలియవు! అందం ఆకర్షణ ప్రేమ అనుకునే తరం! సెంటిమెంట్ తెలియదు! ర్యాంకులు సాధించడం లేదా ఆవారా బ్యాచ్‌లుగా ఎంజాయ్ చేయడం మాత్రమే తెలుసు! అందుకేనేమో, సైయారాకు బాగా కనెక్ట్ అయ్యారు! వీరి వెనుక తరం నుంచి పెద్ద తరం వరకు ప్రేమ లోతు ఏంటో తెలుసు! ప్రేమ అనుభవం తెలుసు! అందుకే ఆ తరాలు కూడా సైయారాకు కనెక్ట్ అయ్యారు! ఈతరం తెలియక, ఆ తరాలు తెలిసి మొత్తానికి సినిమా హృదయాలను టచ్ చేసింది! ఎంతగా అంటే సినిమా చూస్తూ చూస్తూ ఏడ్చేంతగా! సినిమా పూర్తి అయ్యాక థియేటర్ సిబ్బంది వచ్చి సినిమా అయిపోయింది అని సాగనంపేంత వరకు ఆ సీట్లలో అలా వేదనతో కూర్చుండి పోయే అంతగా కనెక్ట్ అయిపోయారు!

# ఈ కొత్త ప్రేమకథ.. ఎందుకు యువతను ఏడిపిస్తోంది?

40 కోట్ల బడ్జెట్‌తో యష్‌రాజ్ ఫిలిమ్స్ వారు తీసిన సినిమా బాక్స్ ఆఫీస్ రికార్డ్స్‌లలో దూసుకుపోతోంది! ప్రపంచవ్యాప్తంగా టాప్ 45 బహు భాషా సినిమాల్లో టాప్ 7లో సైయారా బాలీవుడ్ మూవీ నిలిచి రికార్డు సృష్టించింది!

సహజంగా మన తెలుగు సినిమాలకు మల్లే ఆడియో, వీడియో రిలీజ్, ప్రి రిలీజ్ ఇలా ప్రచార ఈవెంట్లు ఉండవు కొన్ని బాలీవుడ్ సినిమాలకు! సైలెంట్‌గా హిట్ కొట్టేస్తాయి! పైగా ఈ సినిమాలో ఇద్దరూ కొత్త వాళ్లే! హీరో అహన్ పాండే! అనన్య పాండే తమ్ముడు! హీరోగా అతని డెబ్యూ ఫిలిం!

హీరోయిన్ అనీత్ పద్దా! ఆమెకూ ఇది అరంగేట్రమే! ఇద్దరూ ఆయా పాత్రల్లో ఒదిగిపోయి సహజంగా జీవించేసారు! నటన ఎక్కడా కనిపించలేదు! నిజ జీవితాల్లా కనిపిస్తాయి! మన జీవితాల్లా అనిపిస్తాయి! ఎలాంటి ఎక్స్-పెక్టింగ్ లేకుండా వెళ్లి ఊహించని గొప్ప సినిమాను చూసినంత ఆనందం కలుగుతుంది! అందుకే చూసిన వాళ్లే మళ్ళీ మళ్ళీ చూస్తున్నారని టాక్ వినిపిస్తోంది!

2024లో విడుదలయిన కొరియన్ సినిమా మూమెంట్ టు రిమెంబర్‌కు కాస్త కాపీ అనిపిస్తుంది! నెట్ ఫ్లిక్స్‌లో వస్తున్న ది రొమాంటిక్ వెబ్ సిరీస్ గుర్తుకొస్తుంది! అవి చూసి వున్నాను కాబట్టి నాకు గుర్తుకు వచ్చి ఉండొచ్చు! కానీ, మోహిత్ సూరి ఆ రెండూ క్లబ్ చేసి అంతకు మించిన మ్యూజికల్ లవ్ స్టోరీ పొట్లం అందించాడు!

హీరో క్రిష్ కపూర్ మంచి స్టేజ్ సింగర్! హీరోయిన్ వాణి బాత్రా ఒక వెబ్ సైట్లో పని చేసే రిపోర్టర్! ఆమె బ్రేకప్ లవర్! తన ప్రేమను డైరీలో రాసుకునే కవయిత్రి! మహేష్ పెళ్ళి చేసుకుంటానని చెప్పి రిజిస్ట్రార్ ఆఫీస్ కు డుమ్మా కొట్టినప్పుడు డిప్రెషన్ లోకి వెళుతుంది!

ఒక మ్యూజిక్ షోలో ఇంటర్వ్యూ చేయడానికి వచ్చిన వాణిని చూసి క్రిష్ ప్రేమలో పడిపోతాడు! ఆమె రాసే కవితలను పాటలుగా మలచి పాడుతుంటాడు! ఒక అపురూప ప్రేమికులుగా మారిపోతారు! అనుకోకుండా వాణి ఎల్జీమర్స్ వ్యాధికి గురై అన్నీ మరచి పోతుంటుంది!

ఆమె కోసం తన సింగింగ్ కెరీర్ పక్కన పెడుతున్నాడని తెలుసుకుని చెప్పకుండా దూరంగా వెళ్ళిపోతుంది! ఆమెను వెతుక్కుంటూ ఆమె రాసిన సైయారా పాట ప్రతి ఊర్లో వినిపిస్తూ చివరకు మనీలాలో ఒక ఆశ్రమంలో ఉన్నట్లు తెలుసుకుని ఇద్దరూ ఒక్కటవుతారు! ఇదీ సినిమా!

ఎన్నో మలుపులు తిప్పుతూ మోహిత్ సూరి చూపించిన కథనం అద్భుతం! కన్ఫ్యూజన్ కాంఫిడెన్స్ ఇన్నోసెంట్ వాణి బాత్రా పాత్రలో అనీత్ పద్దా జీవించి ఏడ్పించింది! అమర ప్రేమికుడు క్రిష్ పాత్రలో అహన్ పాండే రాణించి మెప్పించాడు! ఇంకా చెప్పు కోదగిన పాత్రల్లో చాలామంది నటించిన ప్పటికి మనకు ఆద్యం తం వీళ్ళు ఇద్దరే కనిపిస్తారు!

సంగీతం సూపర్బ్ అని చెప్పాలి! 7 పాటలు వేటికవే వెంటాడుతూ ఉంటాయి! మళ్ళీ వినాలనిపిస్తూనే ఉంటాయి! జాన్ స్టీవర్ట్ ఎడూరి ఇచ్చిన బిజిఎమ్ స్కోర్ ఈ సినిమాకు ప్రాణం పోసింది! అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ సూపర్ హిట్స్ ఇచ్చారు!

మిథున్, తనిష్క బాగ్చి, సాచెట్ పరంపర, విశాల్ మిశ్రా, ఫహీం అబ్దుల్లా, అరస్లాన్ నిజామి ఇలా ఒక్కో పాటను ఒక్కొక్కరికి ఇచ్చి స్వరపరచడం రొటీన్ కు భిన్నంగా కొత్తదనాన్ని అద్దినట్లు ఆకట్టుకున్నాయి! లోతైన భావోద్వేగాన్ని ప్రేమ కిక్కు ను ఎక్కించడంలో మోహిత్ సూరి సక్సెస్ అయ్యారు! చూడాల్సిన సినిమా సైయారా!


- డా.మహ్మద్ రఫీ

## అమ్మడిలో ఆ బెంగ కనపడట్లేదే..?

**ఉప్పెనతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతిశెట్టి అంతకుముందు మోడలింగ్ లో మెప్పించింది. ఐతే ఒక సినిమా చేసే దాకా ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు.ఉప్పెనతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతిశెట్టి అంతకుముందు మోడలింగ్ లో మెప్పించింది. ఐతే ఒక సినిమా చేసే దాకా ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఐతే ఎప్పుడైతే ఉప్పెన బ్లాక్ బస్టర్ అయ్యిందో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ ఫ్లోలో వరుస క్రేజీ ఛాన్స్‌లు అందుకుంది. తొలి సినిమా హిట్టు పడితే ఆ పాజిటివిటీ వేరేలా ఉంటుంది. ఐతే అదొక్కటే ఉంటే సరిపోదు తర్వాత సినిమాలు ఆడియన్స్‌ని ఎంగేజ్ చేయాలి. ఒకటి కాకపోతే మరొకటైనా అదే రేంజ్ సక్సెస్ సాధించాలి.**

కానీ బ్యాడ్ లక్ ఏమో కానీ ఉప్పెన హిట్ తర్వాత శ్యాం సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో పర్వాలేదు అనిపించుకున్న కృతి శెట్టి ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ కూడా నిరాశ పరిచాయి. కృతిశెట్టి చేస్తున్న సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో ఆమె గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. లాస్ట్ ఇయర్ శర్వానంద్‌తో మనమే సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమా తో కూడా అమ్మడు పెద్దగా మెప్పించలేదు. సినిమా ఫలితాలు ఎలా ఉన్నా నటిగా కృతి శెట్టి కూడా అంత గొప్ప పర్ఫార్మెన్స్‌లు ఇచ్చింది లేదు. అందుకే మిగతా హీరోయిన్స్ లానే ఆమెను కూడా లైట్ తీసుకున్నారు ఆడియన్స్. ప్రేక్షకులు ఆసక్తి చూపిణట్లేదు కాబట్టే దర్శక నిర్మాతలు కూడా ఆమెను తీసుకోవట్లేదు. ఐతే తెలుగులో వర్క్ అవుట్ కావట్లేదని తమిళ్ కి షిఫ్ట్ అయ్యింది కృతిశెట్టి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది కృతి. ఐతే సినిమాల ఛాన్స్‌లు ఎలా ఉన్నా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ విషయంలో వెనక్కి తగ్గట్లేదు కృతిశెట్టి. మొదట్లో గ్లామర్ షో విషయంలో డౌట్ పడ్డ కృతి శెట్టి ఈమధ్య రెచ్చిపోయి మరీ గ్లామర్ షో చేస్తుంది. ఐతే ఈ షోల వల్ల ఏమైనా అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ఐతే అవకాశాలు రావట్లేదు అనే బెంగ ఏమాత్రం తనలో కనిపించకుండా ఫోటో షూట్స్‌తో మెప్పిస్తుంది కృతిశెట్టి. మరి అమ్మడు తిరిగి టాలీవుడ్‌లో ఎప్పుడు కంబ్యాక్ ఇస్తుందో చూడాలి. కోలీవుడ్‌లో మాత్రం చేస్తున్న రెండు సినిమాల మీద కృతి శెట్టి చాలా హోప్స్ పెట్టుకుంది. మరి ఈ సినిమాలతో అమ్మడి ఫేట్ మారుతుందేమో చూడాలి.

- తుపాకి.కామ్ సౌజన్యంతో...



## రక్తసేవకు చిరునామా డాక్టర్ మణికంఠ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రక్తసేవకు చిరునామా డాక్టర్ మణికంఠ అని ఏ-వన్ హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ వైద్యులు మూల వెంకటరావు అన్నారు. ఈమేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు, గర్భిణీలకు, తలసేమియా, చికిల్‌సెల్, అనీమియా అనే వ్యాధితో బాధపడుతున్నవారికి, అత్యవసర సమయంలో రక్తం, ప్లేట్లెట్స్, ప్లాస్మా, సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ అవసరమైన ప్రతి సందర్భంలో న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. మేనేజర్ డాక్టర్ మణికంఠ సహాయ సహకారాలతో ఎంతోమంది ప్రాణాలను కాపాడమన్నారు. ఏ-వన్ అనస్తీసియాలజిస్ట్ వైద్యురాలు భవాని మాట్లాడుతూ న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ యాజమాన్య సేవలు అమూల్యమైనవన్నారు. కార్యక్రమంలో న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు యాజమాన్యం, సిబ్బంది, ఏ-వన్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నదానం మహాదానం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అన్నదానం మహాదానమని, అన్నవితరణ మహోత్తర కార్యక్రమమని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు. నిత్యాన్నదాతగా స్టార్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.విజయకుమార్ నిలుస్తున్నారని, శుక్రవారం నగరంలో నిస్సహాయకులకు, స్థానిక గొంటి వీధి నైట్ షెల్టర్ లో పేదలకు, సుమారు నలభై మందికి ఆకలితీర్చటంలో భాగమయ్యారన్నారు. ప్రతి రోజు ఏకధాటిగా నిత్యాన్నదానం చెయ్యటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వి.విజయకుమార్, నైట్‌షెల్టర్ నిర్వాహకురాలు, చేయూత మేమున్నాం అధ్యక్షురాలు వైశ్యరాజు వెంకటలక్ష్మి, షెల్టర్ సేవకులు ఉర్లం శివతేజ, నైట్‌షెల్టర్ నివాసకులు, విజయ్ కుటుంబసభ్యులు, చింతలపూడి ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## ఐవీఎఫ్ సక్సస్ రేటు పెరిగింది

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

గతంతో పోలిస్తే ప్రస్తుతం సక్సస్ రేటు 60,70 శాతం వరకు పెరిగిందని ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని సింహద్వారం వద్ద ఉన్న మెడికవర్ ఆసుపత్రిలోని డాక్టర్ దానేటి శ్రీధర్ ఆధ్వర్యంలో వరల్డ్ ఐవీఎఫ్ డేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన గర్భిణులతో మాట్లాడుతూ వంధ్యత్వంతో పోరాడుతున్న కుటుంబాలకు ఆశను కలిగించే పునరుత్పత్తి వైద్యంలో పురోగతిని సాధించడమే తమ లక్ష్యమన్నారు. 1978లో జూలై 25న లండన్‌లో ఐవీఎఫ్ ద్వారా లూయిస్ బ్రౌన్ అనే శిశువు జన్మించిందన్నారు. ఈ తరువాత ఐవీఎఫ్ అంటే వెలుగులోకి వచ్చిందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది టెస్ట్ ట్యూబ్‌బేబీస్ ఉన్నారని పేర్కొన్నారు. తాను శ్రీకాకుళంలో 2011లో ఐవీఎఫ్ సెంటర్‌ను ప్రారంభించానని 12-12-2012న నవనీత్ అనే బాబును టెస్ట్ ట్యూబ్ బేబీ ద్వారా జన్మనిచ్చానన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి తన వద్దకు



ఎందరో తల్లులు వ్యయప్రయాసలను గోర్చి వస్తున్నారని వారికి అతితక్కువ ఖర్చుతో ఐవీఎఫ్ చేయడమే తన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. తన వద్దకు ఎంతో ఆశగా వచ్చే ప్రతీ తల్లికి మెరుగైన వైద్యసేవలు ద్వారా మాతృత్వపు మధురిమలు పంచడమే లక్ష్యమని పేర్కొన్నారు. తాను ఐవీఎఫ్ చేసిన టెస్ట్ ట్యూబ్ బేబీస్ అమెరికా, దుబాయ్, మారిష్, శ్రీలంక వంటి దేశాల్లో సైతం ఉన్నారని పేర్కొన్నారు. వరల్డ్ ఐవీఎఫ్ డే సందర్భంగా తల్లులకు, పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని అశేష స్పందన

(సత్యంన్యూస్, బూర్జ)

ఆరోగ్యమే మహాభాగ్యమని బూర్జ ఎస్ఐ మొజ్జాడ ప్రవల్లిక అన్నారు. శ్రీకాకుళం మెడికవర్ సహకారంతో కో-ఆర్డినేటర్ జె.చిరంజీవి ఆధ్వర్యంలో బూర్జ మండల పరిధిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న బూర్జ ఎస్ఐ మొజ్జాడ ప్రవల్లిక, అన్నెపు రామకృష్ణ నాయుడులు మాట్లాడుతూ బూర్జ మండలం ఎంపీడివో కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరానికి అశేష స్పందన లభించిందన్నారు. గ్రామ, మండలస్థాయి ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకున్నారన్నారు. ఆరోగ్యానికి మించిన సంపదలేదని,




ప్రతీ ఒక్కరికీ పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా అందించారన్నారు. కార్యక్రమంలో మెడికవర్ కో-ఆర్డినేటర్ చిరంజీవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన వార్-2 సినిమా ట్రైలర్ రిలీజ్ సందర్భముగా శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ దుంగ శ్రీధర్ ఆధ్వర్యంలో, శ్రీకాకుళం పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ అధ్యక్షులు స్టేట్ వైడ్ కన్వీనర్ బుర్రి మధు ఆధ్వర్యంలో వార్-2 సినిమా కేక్ కటింగ్ వేడుకలు జరిగాయి కార్యక్రమంలో సరస్వతి థియేటర్ మేనేజర్ చిన్నరాజు, శ్రీనివాసరావు, ప్రసాద్, గంగరాజు, బొట్ట వెంకట్రావు, ముద్దమదు, శ్రీనివాస కార్తిక్, విజయ్, మల్లి, సూరిసెట్టి ఈశ్వరరావు, ఇంటి శంకర్, జమాన అభినయ్, లక్ష్మణ్ రెడ్డి, చెట్టు అప్పన్న, రమణ, రాంబాబు, చుక్క ఆసిరయ్య, ధనుంజయ, వాసుపల్లి నరసింహమూర్తి, మొఖర షణ్ముఖ, నేతాజీ, ప్రకాష్, దినేష్, సురేష్, బాలు, చంటిలు పాల్గొన్నారు.

- సత్యంన్యూస్, శ్రీకాకుళం




బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావును ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లంక అప్పలనాయుడు, నారాయణశెట్టి కల్పన, కార్యదర్శి వజ్జపర్తి రఘురాములు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో రణస్థలం మండల పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు పీవీ రత్నం, మండల అధ్యక్షులు అనంత్ మహంతి, పూర్వ మండల అధ్యక్షులు ధన్నాల లక్ష్మణరావు, జి. సిగడాం మండల జనరల్ సెక్రటరీ పి.అప్పారావు, జి. సిగడం మండల ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఎస్.శంకరరావు, ఎన్.శంకరరావు, దూసి త్రినాధ్, ఎల్.గోవింద్ తదితరులున్నారు.

- సత్యంన్యూస్, రణస్థలం

## ఆదిత్యుని సేవలో ఆనం రామనారాయణరెడ్డి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రత్యక్షదైవం ఆరోగ్యప్రదాత సూర్యనారాయణ స్వామి వారిని శుక్రవారం దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఎమ్మెల్యే గొండు శంకర్‌తోపాటు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఈఓ కేఎన్‌వీడీవీ ప్రసాద్‌లు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి స్వామి వారి ప్రసాదాలను,చిత్రపటం అందజేశారు. కార్యక్రమలో ఆర్.జె.సి. త్రినాధరావు, డీసీలు శోభారాణి, సుజాత, అన్నపూర్ణలతోపాటు పలువురు ఈ.వోలు, జిల్లా దేవదాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలి

(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

పేదల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు సింహాచలం, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని జాలారి కొయ్యంలో పేదల అనుభవంలో ఉన్న 40 ఎకరాల ప్రభుత్వ భూమి(గయాలి)లో నీలగిరి మొక్కలు నాటామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన మత్స్యకారులు,ఇతర కులాలకు చెందిన పేదలు సెంటు భూమి లేక కూలీనాలి చేసుకొని జీవనం గడుపుతున్నారన్నారు. గ్రామంలో ఉన్న పురుషులు వారి కుటుంబాలను విడిచిపెట్టి సుదూర ప్రాంతాలకు బ్రతుకుతెరువు కోసం వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సముద్రతీర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములు కొంత మంది పెత్తందారులు, భూస్వాములు ఈ భూములపై కన్నేసి ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలైన మత్స్యకారులకు ఆ భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మైలిపల్లి తాతారావు, మారుపల్లి రాజు, మారుపల్లి అప్పలరాజు, మైలపల్లి రామారావు, మైలపల్లి వీర్రాజు గొల్లపల్లి చిన్నారావు, మైలపల్లి కొర్లమ్మ, ఎం.లక్ష్మి వారధి లక్ష్మి, ఎం.అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.



## సంకరజాతి ఆడదూడల ప్రదర్శన

(సత్యంన్యూస్, పాతపట్నం)

మండలం సీది గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సంకరజాతి ఆడదూడల ప్రదర్శనను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శన వలన పాడిరైతుల్లో దూడలు పెంచడంలో బాగా అవగాహన కలిగి తద్వారా ఆడదూడలను మేలు జాతి పాడి ఆవులుగా తయారు చేసుకుని, వాటి ద్వారా పాల దిగుబడి పొంది తద్వారా ఆర్థికంగా పాడి రైతు ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆడదూడలు ప్రత్యేకంగా జన్మించడానికి సెక్స్ సార్టెడ్ సెమిన్ అన్ని పశువైద్య కేంద్రాలకు సరఫరా చేస్తున్నారన్నారు. దీని ద్వారా ఆడదూడల పెరిగి రైతుకు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని, ప్రతి పంచాయతీ పరిధిలో నీటి తొట్టెల నిర్మాణాలు చేపట్టి పశువులు నీరు త్రాగడానికి ప్రభుత్వ సేకరణ చేస్తుందన్నారు. పశువులకు మినీ గోకులాల నిర్మాణాలు చేపట్టి తద్వారా పశువులకు పాడి రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకానికి కూడా ప్రభుత్వం పాడి రైతులకు చేయూతనిస్తుందన్నారు. 50% రాయితీపై ప్రభుత్వం పశుదాన పాడి రైతులు అందరికీ సరఫరా చేస్తుందన్నారు. 75% రాయితే పశుగ్రాస విత్తనాలు రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని కొనియాడారు. కార్యక్రమంలో ఈవో డియల్‌డిఏ సిహెచ్.సత్యప్రకాష్, డీడీ నర్సింహులు, ఎంపీడీవో, ఏడి, సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నందిగాం మండలంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ

(సత్యంన్యూస్, నందిగాం)

వైకాపా ఆధ్వర్యంలో చేపడుతున్న బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నర్సిపురం, మొండ్రాయివలస, సుబ్బంపేట, ఆకుల రఘునాథపురం గ్రామాల్లో సర్పంచ్‌లు పొందల లచ్చయ్య, పళ్ళ అప్పారావుల ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, తమిరి ఫాల్గుణరావు, జడ్యాడ జయరాం, నడుపూరు పాపారావు, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, బొంగి హనుమంతరావు, బొంగి మోహనరావు, దీర్ఘాసి కృష్ణారావు, టొంప రామారావు, బొంగి రాజు, పిట్ట కృష్ణారావు, నడుపూరు బాలయ్య, రాంబాబు, చలపతిరావు, బిరకట ఈశ్వరరావు, ఆరింగి రామారావు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రహదారిని పూర్తి చేయండి

(సత్యంన్యూస్, పాతపట్నం)

మండలంలోని బైదలాపురం, ములు కొత్తూరు గ్రామాలకు చెందిన రహదారులను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ గ్రామాల్లో గత వైకాపా ప్రభుత్వంలో రోడ్ల పనులు ప్రారంభించి ప్రారంభ దశలోనే వదిలేశారన్నారు. చుట్టుపక్కల 5 గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి కావడం, మారుమూల ప్రాంత బస్సు వంటి సదుపాయం లేకపోవడంతోపాటు రహదారి కూడా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, నాయకులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రహదారిని పూర్తి చేయాలని కోరుతున్నారు.



## పంచాయితీ సిబ్బంది సేవలు అభినందనీయం

(సత్యంన్యూస్, కొత్తూరు)



పంచాయతీకి చెందిన ప్రభుత్వ పంచాయతీ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ వైశ్యరాజు శ్రవణ్‌రాజు, వెల్ఫేర్ కుప్పిలి లక్ష్మీ నారాయణ, హార్టీకల్చర్ అసిస్టెంట్ కె.బి.ఎస్.దివాకర్‌రావులు చేసిన సేవ అభినందనీయమని లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పేర్కొన్నారు. వారు వేరే ఇతరప్రాంతాలకు బదిలీ అవుతున్న సందర్భంలో కొత్తూరు మండల కేంద్రంలో వారిని కొత్తూరు గ్రామస్థుల అందరి సమక్షంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, ఎంపీడీఓ, మండల అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్యసేవలందించాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

విషజ్వరాలు విజృంభిస్తున్న సమయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించాలని దళిత జేఏసీ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక వైద్యసేవలు అందించాలని, సంచార వైద్యబృందాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని గురుకులాలను కలెక్టర్ స్వయంగా సందర్శించాలని కోరారు. గతంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేసేవారని, కానీ చాలా కాలం నుండి వీటిని తెరవడం లేదన్నారు. అవి ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వాటిని తెరిచేలా సంబంధిత జిల్లా కో-ఆర్డినేటర్ తగిన ఆదేశాలివ్వాలని వారు కోరారు. బాలికల గురుకులాల్లో మగ ఉద్యోగులు ఉండరాదన్న జువైనల్ కోర్టు నిబంధనలు ఉన్నప్పటికీ జిల్లాలో మాత్రం అవి అమలు కావడం లేదన్నారు. జిల్లాలో ఉన్న గురుకులాల దళిత విద్యార్థులకు సరిపడా భవన సదుపాయాలు లేక చాలా స్కూల్లో డార్మెటరీలో పాఠాలు చెపుతున్నారన్నారు. భవనాలు కొరత చాలా తీవ్రంగా ఉందని, కొన్ని చోట్ల భవనలు పడిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే ఈ భవనాలు పరిశీలనకు ఒక గ్రూప్ ఆఫీసర్‌ను నియమించాలని కోరారు. కార్యక్రమంలో దుర్గాసి గణేష్, మిస్క కృష్ణయ్య, లోపింటి తేజేశ్వరరావు, కానుకుర్తి గోవింద్, దీర్ఘాశి హరీష్‌కుమార్, అధికార ప్రతినిధి కంటిపాక హిమశేఖర్, మాలమహానాడు జిల్లా నాయకులు ముచ్చ శ్యామ్‌లు పాల్గొన్నారు.



డ్రైవర్లు కావలెను
సాయిప్రియ ట్రావెల్స్
శ్రీకాకుళంలో పని చేయుటకు
డ్రైవర్లు కావలెను
కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం కావలెను.
CONTACT: 9440001447, 8341163666

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషన్లు, ఫ్యాషన్ మేకర్, ఎంబ్రాయిడరీ మిషన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ: వాల్స కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
NEAR SURYA MAHAL THEATRE
WOMEN'S COLLEGE ROAD,
SRIKAKULAM - 532 001

## శ్రీముఖలింగంలో కుంకుమ పూజలు



**(సత్యంన్యూస్, జలుమూరు)**

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో ఆలయ ప్రాంగణంలోని వారాహి అమ్మవారి శ్రావణ మాస కుంకుమ పూజలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ తెలిపారు. వారాహి అమ్మవారి పాదాల వద్ద ఐదు శుక్రవారాలకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక సామూహిక కుంకుమార్చనలు జరుగుతాయన్నారు. మొదటిగా శాశ్వత ధర్మకర్త కళ్యాణి గజపతి పేరు మీద దశ సహస్ర కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరిపినట్లు రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ దక్షిణామూర్తికి అష్టోత్తర పుస్తకార్చన

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

నెల్లూరు జిల్లాలోని సైదాపురంలో గల శ్రీ మేధా దక్షిణామూర్తి ఆలయంలో అష్టోత్తర పుస్తకార్చన నిర్వహించారు. కాశిన వెంకటేశ్వరరావు, రమణమ్మ దంపతులు తమ స్వీయరచనగా 'నమో శ్రీ దక్షిణామూర్తి' అనే 108 పుస్తకాలతో స్వామివారికి విశ్వజయము గ్రూప్ సభ్యుల పిల్లల శ్రేయస్సును కోరుతూ అర్చన జరిపించి, వాటిని భక్తులకు వితరణ చేయమని ఆలయ ధర్మకర్త పాలడుగు సాయిబాబాకు అందజేశారు. ఈ పుస్తకంలో భారతదేశంలో గల పురాణ ప్రసిద్ధ, సుప్రసిద్ధ, లింగరూపంలో గల, విచిత్రాలకు నెలవైన, విభిన్న నామాలతో గల, అతి పెద్ద విగ్రహాలు గల స్వామి ఆలయాల విశేషాలను, అతని చరిత్ర, స్తోత్రాలను పొందుపర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు పాలడుగు వెంకటసాయి, కొల్లూరు నవీన్ శర్మ, అమ్మంగి శ్రీనివాసులు, పసుపులేటి మురళీ, బట్టేపాటి రాఘవయ్య దేవర తదితరులు పాల్గొన్నారు.



# తప్పించడానికే విచారణ తంతు!

- డీఈవో తిరుమల చైతన్యకు క్లీన్‌చిట్ ఇచ్చే కుట్ర
- పెన్షన్ ఫైల్ ఆగిపోకుండా చేయడానికే ఎంక్వైరీ తంతు
- సమగ్రంగా కాకుండా డిస్ట్రిక్ట్ విచారణకు ఆదేశాలు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ వర్గాలు

**(డి.వి.రమణ, సత్యం ప్రత్యేక ప్రతినిధి)**

సర్వీసులో ఉన్నంతకాలం పలు వివాదాల్లో చిక్కుకుని.. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ఎస్.తిరుమల చైతన్యపై ఎట్టకేలకు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ వార్త వింటే సహజంగానే ఆయన బాధితులు సంబరపడిపోతారు. తిరుమల చైతన్య పాపం పండిందనుకుంటారు. కానీ రిటైర్‌మెంట్‌కు కేవలం కొద్దిరోజుల ముందే ఈ ఆదేశాలు రావడానికి దాన్నో తంతుగా ముగించేసి.. ఆయన్ను క్లీన్‌గా రిలీవ్ చేసేయాలన్న పన్నాగం ఉన్నట్లు స్పష్టమవుతోంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కుప్పిలి సెంటర్‌లో మాస్ కాపీయింగ్ జరిగిందంటూ 14 మంది ఉపాధ్యాయులను డీఈవో హోదాలో బలి చేసిన ఘటనపై పూర్తిస్థాయి విచారణ కాకుండా కేవలం డిస్ట్రిక్ట్ విచారణకు ఆదేశించడమే ఈ అనుమానాలను బలపరుస్తోంది.

### 28న విచారణకు ఆదేశాలు

ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా ఎచ్చెర్ల మండలం కుప్పిలి పరీక్ష కేంద్రాన్ని డీఈవో హోదాలో తిరుమల చైతన్య తనిఖీ చేశారు. ఆ సందర్భంగా అక్కడ ఇన్విజిలేషన్, సూపర్‌వైజర్ విధుల్లో ఉన్న ఇద్దరు ప్రధానోపాధ్యాయులు సహా 14 మంది టీచర్లు విద్యార్థులను మాస్ కాపీయింగ్‌కు ప్రోత్సహించారని ఆరోపిస్తూ వారందరినీ డీఈవో మూకుమ్మడిగా సస్పెండ్ చేశారు. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవం లేదని, తమను అనవసరంగా బలి చేశారంటూ బాధితులతో సహా ఉపాధ్యాయ సంఘాలు కలెక్టర్‌ను, విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేయడంతో పాటు వివిధ రూపాల్లో పోరాటాలు చేశారు. ఫలితంగా బాధిత ఉపాధ్యాయులపై సస్పెన్షన్లు ఎత్తివేశారు. అయితే ఇప్పుడు ఆనాటి ఘటనల్లో డీఈవో తిరుమల చైతన్య తీరుపై విచారణకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు. ఈ విచారణకు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శ్రీనివాసులు రెడ్డిని విచారణాధికారిగా నియమించారు. ఆ మేరకు ఈ నెల 28న ఉదయం 11 గంటలకు శ్రీకాకుళంలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో విచారణ నిర్వహించాలని ఆయన నిర్ణయించారు. ఆ విచారణకు అన్ని ఆధారాలతో సహా రావాలని నాడు సస్పెన్షన్‌కు గురైన కుప్పిలి పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు 14 మంది టీచర్లకు నోటీసులు పంపారు.



### అంతా ఎంక్వైరీ ఆఫీసర్ ఇష్టమే

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు.. బాధితులందరికీ నోటీసులు ఇచ్చి.. డాక్యుమెంట్లు, సమాచారం, రికార్డులు వంటి అన్ని ఆధారాలు తీసుకురావాలని ఎంక్వైరీ ఆఫీసర్ నోటీసుల్లో సూచించినా ఆయన నిర్వహించే విచారణ తంతుకు అవేవీ అసలు అవసరం లేదని అంటున్నారు. ఎందుకంటే.. కేవలం డిస్ట్రిక్ట్ విచారణ మాత్రమే నిర్వహించాలని ఆదేశించడం ద్వారా పాఠశాల విద్యాశాఖ అధికారులు విచారణాధికారి చేతులను కట్టేశారు. పూర్తిస్థాయి విచారణకు.. ఇప్పుడు చెబుతున్న డిస్ట్రిక్ట్ విచారణకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. ఉద్యోగుల సర్వీస్ రూల్స్ ప్రకారం ఒక ఉద్యోగి లేదా అధికారిపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపాలంటే ముందుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి నోటీసులు ఇచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించాల్సి ఉంటుంది. ఆయన ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోతే ఛార్జెస్ ఫ్రేమ్ చేసి మళ్లీ స్టేట్‌మెంట్ నమోదు చేయాల్సి ఉంటుంది. ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ సంతృప్తికరంగా లేదని భావిస్తే అప్పుడు ఓరల్ ఎంక్వైరీ నిర్వహించి ఆరోపణలకు గురైన వ్యక్తిని ప్రశ్నించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో కోర్టులో మాదిరిగానే ఎంక్వైరీ ఆఫీసర్‌తో పాటు విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తి తరఫున డిఫెండ్ చేసేందుకు ఒక అధికారిని నియమించే వెసులుబాటు ఉంటుంది. అలాగే బాధితులు, ఇతర సాక్షుల నుంచి వాంగ్మూలాలు, రికార్డులు, ఇతర ఆధారాలు సేకరిస్తారు. ఫిర్యాదు నిజమా కాదా అన్నది తేల్చడం తప్ప విచారణాధికారి తన నివేదికలో శిక్షలు సూచించకూడదు.

కానీ ఇప్పుడు డీఈవో తిరుమల చైతన్యపై జరిగేది సమగ్ర విచారణ కాకుండా డిస్ట్రిక్ట్ విచారణ మాత్రమే. డిస్ట్రిక్ట్ విచారణ అంటే.. కేవలం విచారణాధికారి, విచారణ ఎదుర్కొనే వ్యక్తి మాత్రమే గదిలో ఉంటారు. కేవలం ఫిర్యాదు చేసిన వారితో పాటు ఆరోపణలకు గురైన వారిని మాత్రమే విచారించాల్సి ఉంటుంది. ఎంకెవరినీ విచారించకూడదు. అలాగే ఇతరత్రా స్టేట్‌మెంట్లు రికార్డు చేయకూడదు, డాక్యుమెంట్లు కూడా సేకరించకూడదు. ఒక్క మాటలో చెప్పాలంటే విచారణాధికారి డిస్క్రిషన్(విచక్షణ) మీద ఈ విచారణ ఆధారపడి ఉంటుంది కనుకే దీన్ని డిస్ట్రిక్ట్ విచారణ అని అంటారు. అంటే ఎంక్వైరీ ఆఫీసర్‌కు నచ్చిన విధంగానే ఈ విచారణ జరుగుతుందన్నమాట.

### క్లీన్‌చిట్ ఇవ్వడానికేనా?

ఇది తెలుసుకుని ఉపాధ్యాయవర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఈమాత్రం దానికి విచారణ పేరుతో హడావుడి చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నాయి. డిస్ట్రిక్ట్ విచారణకు ఆదేశించడం వెనుక తిరుమలచైతన్యపై మరక పడకుండా తప్పించాలన్న కొందరు ఉన్నతాధికారుల పన్నాగం ఉన్నట్లుంది. తిరుమల చైతన్య ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆ మేరకు ఆయన పీఎఫ్, పింఛన్‌కు సంబంధించిన ఫైళ్లు జిల్లా కార్యాలయం నుంచి విద్యాశాఖ కమిషనరేట్‌కు వెళ్లాయని తెలిసింది. ఆయనపై ఫిర్యాదులు ఉన్నందున వాటిని అక్కడ హోల్డ్‌లో పెట్టేశారని సమాచారం. పెండింగులో ఉన్న ఫిర్యాదులు క్లియర్ అయితే తప్ప ఆ ఫైళ్లకు మోక్షం లభించదు. ఆయనకు పెన్షన్ మంజూరు కాదు. దాంతో క్లీన్ చిట్ ఇచ్చేందుకే విచారణ తంతుకు తెరలేచిందంటున్నారు. అందులో భాగంగా రిటైర్మెంట్‌కు వారం ముందు విచారణకు.. అదీ డిస్ట్రిక్ట్ విచారణకు ఆదేశించడం.. కేవలం మూడు రోజుల ముందే విచారణకు నిర్ణయించారని అంటున్నారు.

# 'కాంట్రాక్ట్' నిబంధనలు.. నీళ్లొదులుతున్న ప్రిన్సిపాళ్లు!

**సత్యంన్యూస్, శ్రీకాకుళం**

- కాంట్రాక్ట్ లెక్చరర్ల రెన్యూవల్, బదిలీల్లో ఇష్టారాజ్యం
- తమకు కావలసిన రీతిలో మార్పులు చేర్పులు
- 20 ఏళ్లకుపైగా ఇక్కడే ఉన్న వ్యక్తి బదిలీని ఆపే యత్నం
- అందుకోసం అతను బోధించే సబ్జెక్టునే మార్చేసిన వైనం
- జాబితాను తిరస్కరించి.. మొహాన కొట్టిన జాయింట్ కలెక్టర్



జిల్లాలో సుమారు పది డిగ్రీ కాలేజీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల రెన్యూవల్, బదిలీల ప్రక్రియలో ఐడీ కాలేజ్‌గా వ్యవహరిస్తున్న శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యంత్రాంగం చేసిన నిర్వాకం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. పద్ధతీపాడూ లేకుండా ఒక జాబితా తీసుకొచ్చి రెన్యూవల్ చేయమంటూ జేసీ ముందు పెట్టారు. అసలు నిబంధనలు ఏం చెబుతున్నాయ్? ఎవరిని బదిలీ చేయాలి? వర్క్‌లోడ్ ఎక్కడుంది? ఎక్కడ ఎంతమంది కాంట్రాక్ట్ లెక్చరర్లు ఉన్నారు? వంటి వివరాలు లేకుండా.. 19 మందితో కూడిన జాబితాను జేసీ ముందుంచి రెన్యూవల్ చేయాలని ఐడీ కాలేజ్ ప్రిన్సిపాల్ కోరారు. సుదీర్ఘ కాలంగా ఒకేచోట పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను ఎందుకు బదిలీ చేయలేదని, ఏ సబ్జెక్టుకు ఎంత లోడ్ ఉందన్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక నీళ్లు నమలడంతో తన ముందుంచిన ప్రతిపాదనల కాగితాలను జేసీ విసిరేసినట్లు భోగట్టా.

జిల్లాలో పది డిగ్రీ కాలేజీల్లో 19 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు పని చేస్తున్నారు. వీరిలో ఐదేళ్లు ఒకేచోట పని చేసినవారిని బదిలీ చేయాలి. ఇందుకోసం జిల్లాలో ఏ డిగ్రీ కాలేజీలో ఏ సబ్జెక్టుకు లెక్చరర్ పోస్ట్ ఖాళీగా ఉందో.. ఏ విభాగంలో వర్క్‌లోడ్ ఉందో తెలుసుకుని ఆ మేరకు బదిలీల ప్రతిపాదనలు రూపొందించి కలెక్టర్‌కు పంపాలి. ఆ తర్వాత ఈ పనిని కలెక్టర్ ఎవరికి అప్పగిస్తే వారు దీనిపై ఉత్తర్వులు జారీ చేయాలి. ఆ విధంగా కలెక్టర్ దినకర్ పుండ్కర్ జేసీ ఫర్మాన్ అహ్మద్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. అయితే రొటీన్‌గా కాలేజీ ప్రిన్సిపాల్స్ అందరూ డీఆర్‌సీ వద్ద హాజరై 19 పోస్టులను రెన్యూవల్ చేస్తున్నట్లు రాసుకొచ్చి జేసీ ముందు పెట్టారు. ఇందులో ఎక్కడా ఐదేళ్లు దాటినవారికి బదిలీ చూపించలేదు. పోనీ బదిలీలు ఎందుకు అవసరం లేదో కూడా చెప్పలేదు. ఎక్కడివారక్కడే కూర్చుని పబ్బం గడిపే విధంగా జాబితా తయారైందని భావించిన జేసీ ఆగ్రహించి ఈ ప్రతిపాదనలను తిరస్కరించినట్లు తెలిసింది. జేసీకి ఆగ్రహానికి అనేక కారణాలు ఉన్నాయి.

### ఎలక్ట్రానిక్స్ నుంచి ఫిజిక్స్‌కు జంప్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగంలో శ్రీనివాస్ యాదవ్ అనే కాంట్రాక్ట్ లెక్చరర్ దాదాపు 20 ఏళ్ల నుంచి ఇక్కడే పని చేస్తున్నారు. శ్రీకాకుళం జోన్‌లోని ప్రభుత్వ కళాశాలల్లో ఎక్కడా ఈ పోస్టు లేదు. రాష్ట్రం మొత్తం మీద అనంతపురం, రాజమండ్రి, శ్రీకాకుళంలలో మాత్రమే బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ కోర్సు ఉంది. కాంట్రాక్ట్ లెక్చరర్లను జోన్ దిటించి బదిలీ చేసే అవకాశం లేనందున ఆర్ట్స్ కళాశాలలోనే శ్రీనివాస్ 20 ఏళ్లుగా ఉండిపోయారు. 2021లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల అక్కడ లెక్చరర్లుగా పనిచేస్తున్న సిబ్బంది వివిధ కాలేజీల్లో విధుల్లో చేరారు. దీంతో శ్రీకాకుళం పురుషుల కాలేజీలో ఎలక్ట్రానిక్స్ లెక్చరర్‌గా పని చేస్తున్న శ్రీనివాస్‌కు స్థానచలనం తప్పలేదు. ఆయన్ను అనంతపురం పంపారు. అప్పట్నుంచి శ్రీకాకుళం తిరిగి వచ్చేయడానికి ఆయన చేయని ప్రయత్నం లేదు. తన పోస్టు కన్వర్షన్ కోసం రాజకీయంగా అనేక ఒత్తిళ్లు తీసుకువచ్చారు. ఒక సందర్భంలో పురుషుల కాలేజీలో ఉన్న ఒడియా విభాగానికి తనకు కన్వర్షన్ ఇమ్మంటూ దరఖాస్తు చేసుకున్నారు కూడా. అయితే అది కమిషనరేట్ లోనే ఆగిపోయింది. ఎయిడెడ్ కళాశాల నుంచి శ్రీకాకుళం మెన్స్ కాలేజీకి వచ్చిన ఎలక్ట్రానిక్స్ లెక్చరర్ రవికుమార్ ఇంతలోనే ఆంధ్రా యూనివర్సిటీకి ఓడీ(ఆన్ డ్యూటీ) మీద వెళ్లిపోయారు. దీంతో అనంతపురం వెళ్లిపోయిన శ్రీనివాస్ యాదవ్ 2023లో ఇక్కడికి వచ్చేశారు. అయితే రవికుమార్ ఇటీవలే ఏయూ నుంచి వెనక్కు వచ్చారు. దాంతో ఇక్కడి ఎలక్ట్రానిక్స్ లెక్చరర్ పోస్ట్ రెగ్యులర్ ఫ్యాకల్టీతో భర్తీ అయినట్టయింది. నిబంధనల మేరకు ఇక్కడ పని చేస్తున్న కంట్రాక్ట్ లెక్చరర్ శ్రీనివాస్‌ను ఆర్‌జేడీ కార్యాలయానికి అప్పగించాలి. కానీ స్థానిక కళాశాల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్లు ఆ పని చేయకుండా శ్రీనివాస్ యాదవ్‌ను ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌లో లెక్చరర్‌గా చూపిస్తూ రెన్యూవల్‌కు జేసీ ముందు ఫైల్ ఉంచారు. నిజంగా శ్రీనివాస్ ఫిజిక్స్ చెప్పే లెక్చరరే అయితే 20 ఏళ్లుగా ఈ కళాశాలలో నాలుగు ఫిజిక్స్ లెక్చరర్ పోస్టులకు గానూ మూడే ఉన్నప్పుడు నాలుగో అధ్యాపకుడిగా ఆయనతో ఎందుకు పాఠాలు చెప్పించలేదు? అలాగే టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్ రికార్డుల్లో శ్రీనివాస్ యాదవ్ ఎలక్ట్రానిక్స్ మాత్రమే చెబుతారని రికార్డు చేసిన తర్వాత ఇప్పుడు ఆయన్ను అకస్మాత్తుగా ఫిజిక్స్ లెక్చరర్‌ను చేయడం వెనుక ఆంతర్యమేమిటో ఐడీ కాలేజీ ప్రిన్సిపాల్ చెప్పలేకపోతున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధం.

### ఇన్నాళ్లూ పట్టించుకోని సబ్జెక్టుపై మోజు

ఇన్నాళ్లూ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ వంటి గ్రూపులకు విద్యార్థులే లేకపోవడంతో హాయ్.. హాయ్.. గారడీ చేస్తూ రూ.60 వేల వరకు జీతం తీసుకున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు అనంతపురం లాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఇష్టపడటంలేదు. 40 సీట్లు చొప్పున ఉండే ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ గ్రూపుల్లో చేరేందుకు ఈ ఏడాది ఇప్పటి వరకు ఐదు అప్లికేషన్లు మాత్రమే వచ్చాయి. అంటే ఐదుగురు విద్యార్థులకు ఒక లెక్చరర్ అన్నమాట. ఇందులో వారు కాలేజీకి వచ్చేదెప్పుడు? వీరు క్లాస్ రూములకు వెళ్లేదెప్పుడో అర్థం చేసుకోవచ్చు. పోనీ శ్రీనివాస్ యాదవ్ ఫిజిక్స్ లెక్చరర్ అవతరామెత్తారు కాబట్టి అక్కడైనా ఎక్కువ మంది పిల్లలున్నారా... అంటే గత ఏడాది 15 మంది మాత్రమే చేరారు. ఎలక్ట్రానిక్స్ లెక్చరర్‌గా పని చేస్తున్న శ్రీనివాస్‌ను ఇప్పుడు ఫిజిక్స్ లెక్చరర్‌గా మార్చాలంటే పోస్ట్ కన్వర్షన్ కింద విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు ఉండాలి. కానీ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకున్నా ఆయన అంగీకరించలేదని తెలిసింది. అటువంటప్పుడు ప్రిన్సిపల్ హోదాలో ఉన్నవారు మాత్రం శ్రీనివాస్‌ను ఎలా కన్వర్ట్ చేశారన్నదే తేలాల్సిన ప్రశ్న. ఫిజిక్స్‌కు వర్క్‌లోడ్ ఉంది కాబట్టి అక్కడ పాఠాలు చెప్పించుకుంటామంటే ఇన్నాళ్లూ ఒక లెక్చరర్ కొరత ఉన్నా పాఠాలు చెప్పని వ్యక్తి ఇప్పుడు ఫిజిక్స్ మేజర్ సబ్జెక్ట్‌గా ఉన్న గ్రూపునకు వర్క్‌లోడ్ లేకపోయినా ఎలా పాఠాలు చెబుతారని ప్రశ్నిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ గ్రూపులు శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలోనే ఉన్నాయి. ప్రైవేటు కళాశాలల్లో ఉన్న ఈ గ్రూపులకు సంబంధించిన పరీక్షా పత్రాలు వీరే దిద్దుతుంటారు. ఈ గ్రూపుల్లో ఎప్పుడూ రికార్డుస్థాయి రిజల్ట్ నమోదవుతుంటుంది. అందుకే పాఠాలు చెప్పకపోయినా ఇక్కడి నుంచి కదలడానికి మాత్రం ఇటువంటివారు ఇష్టపడటంలేదు. ఇవన్నీ జాయింట్ కలెక్టర్ దృష్టిలో ముందే ఉండటం వల్ల ఆయన రెన్యూవల్ ప్రతిపాదనలను తెచ్చినవారి మొహాన కొట్టారు. అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు ముందే మాట్లాడుకొని ఎవరికి ఏ సబ్జెక్ట్‌లో లెక్చరర్లు కావాలో ప్రతిపాదించుకొని, ఆ మేరకు కాంట్రాక్ట్ లెక్చరర్లను తెచ్చుకోవాలి. అలా కాకుండా ఏళ్లతరబడి ఒకేచోట పాతుకుపోయిన వారు రాజకీయాలు తప్ప తరగతి గదుల మీద దృష్టి పెట్టడంలేదు.

# అంతా మీరే చేశారు

**- అగ్రికల్చర్ జేడీపై కలెక్టర్ ఆగ్రహం**

**- సచివాలయాల వారీగా ఎరువుల ఇండెంట్ నమోదు**



**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

మీ చర్యల వల్లే జిల్లాలో ఎరువులకు కొరత ఏర్పడింది.. రైతులకు అవసరమైన మేరకు లభ్యత ఉన్నా, వాటి పంపిణీలో మీరు అనుసరిస్తున్న విధానాల వల్లే కొరత ఉందనే ప్రచారం జరుగుతోంది.. రైతుల్లో అలజడి రేగుతోంది.. ఇది కేవలం మీ వైఫల్యమే.. అంటూ జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ త్రినాథస్వామిపై కలెక్టర్ దినకర్ పుండ్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుసేవా కేంద్రాలు, సహకార సంఘాల ప్రతినిధులతో స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో శుక్రవారం కలెక్టర్‌తో కలిసి జేసీ ఫర్మాన్ అహ్మద్ సమీక్షించారు. జిల్లాలో ఎరువుల కొరతపై నిత్యం పత్రికల్లో వస్తున్న కథనాలు చూస్తున్నామని, కొన్నిచోట్ల రైతులు ఘర్షణ పడుతున్న వాతావరణం వచ్చిందంటే అందుకు కారణం ఎవరని ప్రశ్నించుకోవాలని కలెక్టర్ జేడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లాలో 15వేలు మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నా ఎరువుల కోసం రైతులు ఎదురుచూడడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఆర్‌ఎస్‌కేలు, సొసైటీల పరిధిలో రైతులకు వారం ముందుగా కూపన్లు ఇవ్వాలని ఆదేశించారు. కూపన్లపై ఖరీఫ్ పంట వివరాలను నమోదు చేసి తహసీల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారుల సంతకాలతో జారీ చేయాలని ఆదేశించారు. ప్రతీ సచివాలయ పరిధిలో ఎంత ఎరువులు అవసరమనే ఇండెంట్‌ను స్వయంగా కలెక్టర్, జేసీలే అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో సాగు విస్తీర్ణం ఎంత ఉంది, రైతులు ఎంత మంది, ఆ మేరకు ఎరువులు నేరుగా అందాలంటే ఏంచేయాలనే వివరాలు తీసుకున్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ఎరువులు అందుతాయని భరోసా ఇచ్చారు.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.